క్లుప్తంగా

బీజేపీ అభ్యర్థిని గెలిపించండి



ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు అన్నారు. సోమవారం బీజేపీ కార్యాలయంలో బూత్ స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ప్రతి కార్యకర్త ఇంటింటా ప్రచారం చేసి బీజేపీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాల, లింగంపల్లి(ఖుర్దు)లోని మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలల్లో 128 మందికి సోమవారం కంటివైద్య నిపుణుడు హరికిషన్‌రావు విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు చేశారు. కస్తూర్బా బాలికల పాఠశాలకు చెందిన 208 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు క్రాంతికుమార్, నిఖిత్, రమేశ్, ప్రిన్సిపాల్ వెంకట్రాములు, వాసంతి పాల్గొన్నారు.

అయోడిన్ రుగ్మతలను నివారించాలి



రామారెడ్డి : అయోడిన్ లోపం నివారణపై గిద్ద విద్యార్థులకు రామారెడ్డి ప్రభుత్వ వైద్యాధికారి సురేశ్ సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేశ్ మాట్లాడుతూ రామారెడ్డి మండలంలోని గిద్ద ప్రాథమిక పాఠశాలలో 91 మంది విద్యార్థుల గృహాల్లో వాడుతున్న ఉప్పును సోమవారం పరీక్ష చేసినట్లు డాక్టర్ సురేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకుడు భీం, ఆరోగ్య కార్యకర్తలు భువనేశ్వరి, చంద్రకళ, గంగవ్వ, ఆశ కార్యకర్తలు అరుణ, పద్మ పాల్గొన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని తహసీల్దార్ ప్రవీణ్ అన్నారు. సోమవారం మండలంలోని మైలారం, దుర్కి, నాచుపల్లి గ్రామాల పరిధిలో కొనుగోలు కేంద్రాలను పరిశీలన చేశారు. ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని దళారులను ఎవ్వరు విక్రయించ వద్దు అన్నారు. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద నీడ,మంచి నీరు,గన్ని బ్యాగులు అందేలా చూడాలని సొసైటి కార్యదర్శులకు ఆదేశించారు. ఆయన వెంట గిర్దావార్ హన్మాండ్లు ఉన్నారు.

షబ్బీర్‌కు ఆహ్వానం



దోమకొండ : మండల కేంద్రంలోని చాముండేశ్వరి ఆలయ రాజగోపుర నిర్మాణానికి రావాలని కోరుతూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీకి ఆలయ కమిటీ ప్రతినిధులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 22 తేదీ నుంచి 28 వరకు ఉత్సవాలు ఉంటాయని ఆలయకమిటీ చైర్మన్ పాలకుర్తి శేఖర్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తీగల తిర్మల్‌గౌడ్, భిక్కనూరు ఎంపీపీ గాల్‌రెడ్డి, పీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్, గోపాల్‌రెడ్డి, నందిరి మధుసూదన్‌రెడ్డి, కమిటీ డైరెక్టర్లు రాజిరెడ్డి, రాజయ్య, ఎంపీటీసీ సభ్యులు శంకర్, ఆలయ అర్చకులు శరత్‌చంద్రశర్మ తదితరులు ఉన్నారు.

అంబలి, చలివేంద్రం ప్రారంభం



కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి రోడ్‌లో కల్కినగర్ అభయాంజనేయ స్వామి ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అంబలి, చలివేంద్రాన్ని సోమవారం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గౌరీశంకర్ గుప్తా, ఆమెటి రమేష్, మనోజ్, శ్రీధర్, సుధాకర్ పాల్గొన్నారు.

రాహుల్ ప్రధాని కావడం ఖాయం



జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంతారావు ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న వివిధ పార్టీల కార్యకర్తలు

నిజాంసాగర్(జుక్కల్) : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుతో పాటు రాహుల్‌గాంధీ ప్రధాని కావడం ఖాయమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చిన ప్రజలు దేశంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారన్నారు. సోమవారం జుక్కల్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మద్నూర్, బిచ్కుంద, జుక్కల్ మండలాలకు చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వంద రోజుల్లో ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాలకు ఆకర్షితులైన ప్రతిపక్ష పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత కరెంట్, రూ. 500 వంట గ్యాస్ సిలిండర్, రూ. 10 లక్షల వరకు ఆరోగ్య పథకాలు ప్రజలకు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిపటేల్, హనుమంత్ యాదవ్ తదితరులు ఉన్నారు.

కేంద్రంలో బీజేపీదే ప్రభుత్వం



ప్రచారం చేస్తున్న అరుణతార

బిచ్కుంద(జుక్కల్) : పార్లమెంటు ఎన్నికల్లో జహీరాబాద్ నుంచి బీజేపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను మూడో సారి ఎంపీగా గెలిపించాలని కోరుతూ జిల్లా అధ్యక్షురాలు అరుణతార సోమవారం బిచ్కుందలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడవ సారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రావడం ఖయమన్నారు. కేంద్రం నిధులతో ఎంపీగా బీబీ పాటిల్ నేషనల్ హైవే, ఇతర ఎన్నో రోడ్లు వేయించారన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభివృద్ధి చేసింది ఏమి లేదు ప్రజలు ఆ రెండు పార్టీలకు నమ్మడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్, శ్రీధర్ పంతులు, పండరి జాదవ్, విఠ్ఠు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

పిట్లం(జుక్కల్) : బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మండలంలోని సిద్ధాపూర్ మాజీ సర్పంచ్ హన్మంత్‌రావ్, మండలంలోని గద్దగుండు తండాకు చెందిన ఇతర పార్టీలకు చెందిన పలువురు సోమవారం బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంగారాం, మండల బీజేపీ నాయకులు తదితులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని బొగ్గు గుడిసె చౌరస్తా వద్ద సోమవారం స్థానిక ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేపట్టారు. సదరు వాహనాల్లో డబ్బు, మద్యం, రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు. ఆయనతో పాటు స్థానిక కానిస్టేబుళ్లు తదితరులు ఉన్నారు.

కొనుగోళ్లు వేగవంతం చేయాలి



భిక్కనూరు : కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేయాలని క్లస్టర్ ఇన్‌చార్జి రమేశ్ అన్నారు. సోమవారం భిక్కనూరు మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. కాంటాలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. తదుపరి రైతులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశారు. ఆయన వెంట ఏఈవో వినోద్‌గౌడ్ ఉన్నారు.

అగ్ని ప్రమాదాలతో అప్రమత్తంగా ఉండాలి



బిచ్కుంద(జుక్కల్) : అగ్ని ప్రమాదాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి వినోద్ కుమార్ అన్నారు. వారోత్సవాల సందర్భంగా బిచ్కుంద బస్టాండ్‌లో సోమవారం అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభించారు. దుకాణాలు, షాపింగ్‌మాల్, అపార్ట్‌మెంట్ పెద్ద భవనాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన చర్యలు ఆస్తులు కాపాడుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్యాస్ లీకేజీ కాకుండా ఎప్పటికప్పుడు పైపులు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది నర్సింలు, వెంకటేశం, రాజేందర్, వినోద్ పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభం



దోమకొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం కామారెడ్డి డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభమైనట్లు నిర్వాహకులు తెలిపారు. వారం రోజుల పాటు మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. సోమవారం మొదటి రోజుల 8 జట్లు పాల్గొనగా, భిక్కనూరు మండలం తలమడ్ల, బీబీపేట మధ్య మ్యాచ్ నిర్వహించారు. తలమడ్ల జట్టు విజయం సాధించింది. విన్నర్‌కు రూ. 8 వేలు, రన్నర్‌కు రూ. 4 వేల ప్రైజ్‌మనీ ఉంటుందని నిర్వాహకులు దోమకొండ ఫ్రెండ్స్ యూత్‌కు చెందిన సుమన్, రుత్విక్, బద్రి, యాదగిరి, తదితరులు తెలిపారు. డివిజన్‌లోని క్రికెట్ జట్లు ఎవైనా మ్యాచ్‌లో పాల్గొనవచ్చని వారు తెలిపారు.

మోసగించే పార్టీలకు ఓటు వేయవద్దు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే

బిచ్కుంద(జుక్కల్) : ఎన్నికల్లో గెలుపు కోసం ప్రజలను మభ్యపెట్టి మోసగించే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేయవద్దని బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ సింధే, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ అన్నారు. సోమవారం బిచ్కుందలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతులు, ప్రజల వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని అన్ని వర్గాల ప్రజలకు మోసగించి బీజేపీ, కాంగ్రెస్ కేంద్రంలో రావడానికి ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు, ఎంపీపీ అశోక్, వైస్ ఎంపీపీ రాజు పటేల్, బీఆర్ఎస్ నాయకులు రాజు, బాలు, వెంకట్‌రావు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి సొసైటీ పాలకవర్గ సమావేశం



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి సొసైటీ పాలకవర్గ సమావేశం సోమవారం చైర్మెన్ నర్సింలు అధ్యక్షతన నిర్వహించారు. సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుంచి పూర్తి స్థాయిలో ధాన్యం సేకరణ చేయాలని తీర్మానించినట్లు కార్యదర్శి విశ్వనాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ ప్రశాంత్‌గౌడ్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వార్డు కమిటీల ఏర్పాటు



ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణంలోని పలు వార్డుల్లో వార్డు కమిటీలను ఎన్నుకున్నట్లు పట్టణ అధ్యక్షులు వినోద్‌గౌడ్ సోమవారం తెలిపారు. పట్టణంలోని 5, 6, 9వ వార్డుల్లో కాంగ్రెస్ వార్డు కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గయాజుద్దీన్, దెన్న లక్ష్మణ్, శేఖావత్ తదితరులున్నారు.

సమాచారం..

రేపటి నుంచి పెద్దమ్మ ఆలయం ఉత్సవాలు



భిక్కనూరు : మండల కేంద్రంలోని వనదుర్గ పెద్దమ్మ ఆలయం ఉత్సవాలు ఈనెల 17వ తేదీ నుంచి 21వ తేదీవరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ముదిరాజు సంఘం ప్రతినిధులు సోమవారం తెలిపారు. 17వ తేదీ బుధవారం ఎడ్ల బండ్ల ప్రదర్శన, 18న అఖండదీపారాధన, బోనాలు, 19న శుక్రవారం పెద్దమ్మ–పెద్దిరాజుల కల్యాణం, అమ్మవారికి ఒడిబియ్యం, పోతురాజుల గావు, అలంకరించిన బోనాలు, 20న బోనాలు తిరిగి గృహ ప్రవేశం కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

నేడు కాంగ్రెస్‌లోకి భారీ వలసలు

భిక్కనూరు : కాంగ్రెస్ పార్టీలోకి భిక్కనూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు మంగళవారం చేరనున్నట్లు తెలుస్తోంది. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించే కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ సమక్షంలో బీఆర్ఎస్ నేతలు కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం. ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్‌లోని అసంతృప్తి నేతలను కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో చేర్పించేందుకు కాంగ్రెస్ నేతలు వారిని కలిసి పార్టీలో చేరాలని కోరడంతో అందులో కొందరూ సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది.

నేడు కాంగ్రెస్ మండల సమావేశం

భిక్కనూరు : మండల కేంద్రంలోని ఎస్వీ గార్డెన్స్‌లో ఈనెల 16న మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు పీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డిలు తెలిపారు. సోమవారం వారు భిక్కనూరులో మాట్లాడుతూ మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ హాజరవుతున్నారన్నారు.

ప్రమాదకరంగా మారిన కల్వర్టు



తాడ్వాయిలోని కామారెడ్డి-ఎల్లారెడ్డి రహదారిలో ప్రమాదకరంగా మారిన కల్వర్టు



బొప్పాస్ పల్లి-లింగంపల్లి ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంత

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమం సమీపంలోని కామారెడ్డి–ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా మారింది. కల్వర్టును నాసిరకంగా కట్టడంతో శిథిలావస్థలో చేరి సిమెంటు, కంకర, ఇనుపరాడ్లు తొలగిపోయాయి. దీంతో గుంతగా ఏర్పడింది. దగ్గరకు వచ్చేంత వరకు గుంత ఏర్పడకుండా తయారైంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే కల్వర్టుకు మరమ్మత్తులు చేయించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

ప్రమాదకరంగా గుంత

నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండలంలోని లింగంపల్లి–బొప్పాస్‌పల్లి గ్రామాల మధ్య రోడ్డుపై గుంత ప్రమాద కరంగా మారింది. దీనితో వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బైక్‌లు అదుపుతప్పి పడి గాయాలు అయిన ఘటనలున్నాయి. సంబంధిత అధికారులు ఆవైపు కన్నెత్తి చూడకుండా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.

కాంగ్రెస్‌లోకి గౌడ సంఘం నేతలు



కాంగ్రెస్‌లో చేరుతున్న భిక్కనూరు గౌడ సంఘం నేతలు



పార్టీలో చేరుతున్న వాజిద్‌నగర్ ఎంపీటీసీ సాయిలు

భిక్కనూరు : ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో భిక్కనూరు పట్టణ గౌడ సంఘం నేతలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గౌడసంఘం నేతలు లింగాల సిద్ధాగౌడ్, సాయి, మహేశ్‌గౌడ్, సిద్దేశ్వర్ గౌడ్, ఎల్లగౌడ్, కాంగ్రెస్ చేరారు. వీరందరికి షబ్బీర్ అలీ కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాలిరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, కిసాన్ విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి, విండో చైర్మన్ గంగళ్ల భూమయ్య, నాయకులు శ్రీరాం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎంపీటీసీ సభ్యుడు..

బిచ్కుంద(జుక్కల్) : మండలంలోని వాజిద్‌నగర్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు సాయిలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు సమక్షంలో పార్టీలో చేరారు. మాజీ సర్పంచ్ భూమయ్య, మాజీ వార్డు సభ్యులు రమేష్ తదితరులు చేరారు.


ఆధ్యాత్మికం

పౌరాఘడ్ తరలిన సేవాలాల్ స్వాములు




ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి మండలంలోని సోమర్యాగడి తండాకు చెందిన సేవాలాల్ స్వాములు సోమవారం పౌరాఘడ్‌కు తరలివెళ్లారు. 41 రోజుల పాటు మండల దీక్షలు చేసిన స్వాములు పౌరాఘడ్‌లోని జగదంబా మాతా, సేవాలాల్ మహరాజ్ దర్శనానికై వెళ్ళినట్లు స్వాములు తెలిపారు.

రేపు శబరిమాత నిర్వికల్ప మహాసమాధి మహోత్సవం



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంలోని కామారెడ్డి–ఎల్లారెడ్డి ప్రధాన రహదారి పక్కన శబరి మాత ఆశ్రమంలో ఈనెల17న బుధవారం సీతారామ కల్యాణ మహోత్సవం ఉంటుందని ఆశ్రమ ట్రస్ట్ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీరామ నవమి సందర్భంగా సీతారాముల కల్యాణంతో పాటు ఇతర కార్యక్రమాలు ఉంటాయన్నారు. కరీంనగర్ దామన్‌పల్లి భక్త బృందంతో పలు జంటలతో శ్రీరామ యజ్ఞం ఉంటుందన్నారు. ధ్యానం, శబరి మాత చరిత్రపై మహాత్ముల సందేశం, ప్రవచనాలు ఉంటాయన్నారు. అలాగే సీడీ ఆవిష్కరణ కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్, కామారెడ్డి, ఆదిలాబాద్, కరీంనగర్, హైదరాబాద్, కర్నాటక, మహారాష్ట్రల నుంచి భక్తులు వేల సంఖ్యలో హాజరవుతారని ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు.

పరమేశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



బాన్సువాడ : పట్టణంలోని పాత బాన్సువాడలో ఒట్లం పరమేశ్వర శివాలయం స్థిర విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పాత బాన్సువాడ గూడెంగల్లీలో ఈనెల 13న ప్రారంభమైన ఒట్లం పరమేశ్వర శివాలయం స్థిర విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సోమవారం ముగిసింది. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస‌రెడ్డి ఆలయంను సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు గడుమల లింగం, గులెపల్లి శంకర్, రమేష్, శివకుమార్, బోలబోయిన శేఖర్, కనుకుట్ల రాజు, చందూరి నారాయణ తదితరులున్నారు.

సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి తూర్పు హౌసింగ్ బోర్డు కాలనీలోని శారద ఆదిశంకర ఆలయంలో ఈనెల 17న బుధవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించే సీతా రామచంద్రస్వామి కల్యాణోత్సవంలో ఆసక్తిగల దంపతులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. 70964 74963, 93973 30582కు సంప్రదించవచ్చన్నారు.

17న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం


కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగాపూర్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 17న శ్రీ రామ నవమిని పురస్కరించుకుని సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు రవికాంత్ తెలిపారు.

హనుమాన్ శోభాయాత్ర కరపత్రాల ఆవిష్కరణ



ఎల్లారెడ్డి రూరల్(ఎల్లారెడ్డి) : పట్టణంలోని పోచమ్మ ఆలయంలో సోమవారం హనుమాన్ శోభాయాత్ర వాల్‌పోస్టర్లను వీహెచ్‌పీ, బజరంగ్‌దల్ నాయకులు ఆవిష్కరించారు. ఈనెల 23న పట్టణంలోని పప్పువారి హనుమాన్ ఆలయం నుంచి హనుమాన్ శోభాయాత్ర కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీహెచ్‌పీ, బజరంగ్‌దల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రారంభం



మాచారెడ్డి : మండల కేంద్రంలోని శాంతానంద తపోవనాశ్రమం (గోశాల)లోని రామాలయ ప్రాంగణంలో శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా సోమవారం విశ్వశాంతి మహాయజ్ఞాన్ని నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, ధ్వజారోహణం, శ్రీరామకోటి జప యజ్ఞ కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామ కోటి ప్రచార కమిటీ కార్యదర్శి కృష్ణానంద స్వామితో పాటు ఆయా పీఠాధిపతులు ఉన్నారు.

సంక్షిప్తం

మహనీయులకు ఘననివాళి



బాన్సువాడ రూరల్ : మహాత్మా జ్యోతిరావు పూలే, బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాలను సోమవారం మండలంలోని శ్రీరాం నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీకళాశాలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గంగాధర్ మాట్లాడారు. జ్యోతిరావు పూలే సాంఘిక దురాచారాలైన అస్పృశ్యత, బాల్యవివాహాలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ స్వాతంత్ర్య సమరయోధుడని, ఎక్కువ కాలం కేంద్రమంత్రిగా ప్రజలకు సేవలందించారన్నారు. అంబేద్కర్ భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించారన్నారు. వైస్ ప్రిన్సిపల్ గులాం ముస్తఫా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీనివాస్, రాజేశ్, శ్రీదేవి, విఠల్, శంకర్‌రావు తదితరులున్నారు.

జీపీ కార్యదర్శులతో సమీక్ష



నస్రుల్లాబాద్(బాన్సువాడ) : మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీడీవో నీలావతి జీపీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. లీకేజీలు ఉన్న చోట, జామైన పైపులైన్ క్లియర్ అయ్యేలా పని చేయాలన్నారు. నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ పనులను ఎప్పటికప్పుడు పరిశీలించాన్నారు. ఆమె వెంట ఎంపీవో రాము, జీపీ కార్యదర్శులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



బాన్సువాడ : బాన్సువాడ పట్టణంలో సమస్యల పరిష్కారం కోసం ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్తానని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో 14వ వార్డులో పర్యాటిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ విజయానికి కృషి చేయాలని సూచించారు. బీర్కూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ అనుబంధ కమిటీలను ఏర్పాటు చేశారు. పార్టీ నాయకులు కొత్తకొండ భాస్కర్, నార్ల నందు, మాసాని శ్రీనివాస్‌రెడ్డి, నార్ల సురేష్, నార్ల రఘు తదితరులు న్నారు.